
A అడల్ట్స్ ఓన్లీ కథ!

# అమ్మకూచి

**బి. కృష్ణవేణి**

ఇంత అమ్మకూచి అ‌ః కోలేదు శ్రీకాంత్‌ని.
ఏమని రాశాడు- వయసుల్ పెద్దయిన అమ్మాయిని
పెళ్లిచేసుకుంటే కలిసిరాదంః . అలా అని వాళ్లమ్మ
చెప్పిందంట. ఆమెకి కులం ంటే వయసు అడ్డంకిగా
కనబడిందా? ఒకవేళ ఆ సం. తి దాచిపెట్టే వయసుని
ఎక్స్‌ప్లాయిట్ చేస్తోందా? అం ్యండొచ్చు.

అయినా ముద్దపప్పుకి ఆ మాత్రం తెలి. ేదా? చదువులు మాత్రం
తెగ చదివాడు. తల్లిని ఆమాత్రం కన్విన్స్ చె ్యలేకపోయాడా?
తను అతనికంటే కేవలం ఒకే ఏడాది పె ి. అది అంత పెద్ద
విషయమా? పెళ్లికి అడ్డు అయ్యేంత ఘోః ున విషయమా?
లేదంటే శ్రీకాంత్ గేమ్ ఆడుతున్నాడా? తః వదిలించుకోవా
లని చూస్తున్నాః
ఛ... ః తను
ఇట్లా యె ిస్తున్న
దేమిటి



శ్రీకాంత్ అట్లాంటి వాడు కాదు. అతడి హృదయం తనకి తెలుసు. అతడితో సాంగత్యం ఎంత గొప్పగా, మధురంగా ఉంటుంది?

అంజలిని జ్ఞాపకాలు ముట్టడించాయి.

★★★

''హలో అంజలిగారూ''

తనని పిలిచే కొత్త గొంతు ఎవరిదా అని వెనక్కి తిరిగింది. ఎక్కడో చూసిన జ్ఞాపకం. గుర్తు రాలేదు.

అతను దగ్గరికి వచ్చాడు. కేంపస్‌లో స్టూడెంట్స్ ఎవళ్ల మానాన వాళ్ళు తిరుగుతున్నారు. క్లాసు లేకపోవడంతో లైబ్రరీకని వెళ్తోంది తను.

''నా పేరు శ్రీకాంత్. ఎం.ఏ పొలిటికల్ సైన్స్ ఫస్ట్ ఇయర్'' అన్నాడు.

''మీరెవరో నాకు తెలియడం లేదే'' అంది అతణ్ణి పరిశీలనగా చూస్తూ.

బ్లాక్ జీన్స్‌పై స్కై- బ్లూ కలర్ షర్ట్ టక్ చేసుకుని వున్నాడు. మీసం ఒత్తుగా వుంది. పెదాలూ, ముక్కూ- లావుగా ఉన్నాయి. కళ్లు మాత్రం చిన్నవిగా వున్నా చూపులు నిశితంగా ఉన్నాయి. జుట్టు మాత్రం ఉంగరాలతో నల్లగా నిగనిగలాడుతోంది ఒంటి ఛాయకి పూర్తి విరుద్ధంగా.

''నాది మీ వూరే. పైగా అక్కడ సేమ్ కాలేజ్'' అన్నాడు కుడిచేతిని ప్యాంటు ఫ్రంట్ జేబులోకి పోనిస్తూ.

''మిమ్మల్ని చూడగానే గతంలో ఎక్కడో చూసిన జ్ఞాపకం ఉన్నట్లే అనిపించింది. దానికి ఆధారం ఇప్పుడు తెలిసింది''.

''రైట్.. ఇంతకీ ఇక్కడ ఎక్కడుంటున్నారు మీరు?'' అడిగాడు.

''గాజువాకలో మా పిన్నివాళ్లున్నారు. వాళ్లింట్లోనే ఉంటున్నాం... మరి మీరు?'' అడగకుండా వుండలేకపోయింది తను.

''హాస్టల్లోనే. రూం నెంబర్ 18''

లైబ్రరీ వచ్చేసింది. మళ్లీ

కలుస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

అట్లా అయ్యింది పరిచయం ఇద్దరికీ. అప్పట్నుంచీ రోజూ కాకపోయినా తరచుగా కలుస్తూనే ఉండేవాడు.

శ్రీకాంత్ మంచి గాయకుడు. మాటల మధ్యలో సందర్భానికి తగ్గట్టు ఏదో ఒక పాట పల్లవి అతడి నోటి వెంట వచ్చేది. ''పలికించనా నా గొంతులో... పల్లవి కావా నా పాటలో'' అని అతడు పాడుతుంటే ఏం తనని ఉద్దేశించి పాడడం లేదు కదా అని సందేహం వచ్చేది. ఒక్కోసారి అతడు చూసే చూపులో తేడా కన్పించి గుండె దడదడా కొట్టుకునేది. అతడి చూపులు తన వక్షస్థలాన్ని చీల్చుకుని లోపలి గుండెని తాకుతున్నట్లు తోచి వణికిపోయేది. ఇదంతా తన భ్రమేమో అన్పించి సర్దిచెప్పుకుందామన్నా హృదయం ఊరుకునేది కాదు. ఒక విషయం మాత్రం స్పష్టం. నెమ్మదిగా తనకి అతడి మీదా, అతడి గొంతు మీదా ఇంటరెస్ట్ ఎక్కువైంది. అతను తనకి జూనియర్ అయినా దానికంత ఇంపార్టెన్స్ ఇవ్వలేదు తను.

శ్రీకాంత్ మాటల్లో ఫెమినిస్టు భావాలు కనిపించేవి. ఆడవాళ్లకి మగవాళ్లకి మల్లే అన్ని విషయాల్లోనూ స్వేచ్ఛ వుంటే బావుండుననేవాడు. ఆ విషయంలో మనుధర్మశాస్త్రం చెప్పే 'నీతుల్ని' గట్టిగా ఖండించేవాడు. తనకి ముచ్చటగా అన్పించేది. అతనంత ప్రోగ్రెసివ్ థింకర్‌గా కనిపిస్తుంటే ఏ అమ్మాయి మాత్రం అతడితో స్నేహం పెంచుకోకుండా ఉంటుంది? తనూ అదే చేసింది.

తమ మధ్య దూరం రోజురోజుకీ తరిగిపోతూ వచ్చింది. రోజూ కలిసి మాట్లాడుకోవడంతో సరిపెట్టక రెస్టారెంటుల్లో టీలు తాగడం, టిఫిన్లు చేయడం వరకూ వచ్చింది. ఆ తర్వాత మూవీలు చూసేదాకా స్నేహం ముదిరింది. అయితే ఏ మూవీ పడితే ఆ మూవీ చూసేవాళ్లు కాదు. అందులోనూ శ్రీకాంత్ తన టేస్టు చూపించేవాడు. హృదయం, నవ వసంతం, గీతాంజలి, అభినందన, సీతాకోకచిలుక ఇట్లాంటి మూవీలకే ఇంట్రెస్టు చూపేవాడు.

మధ్యలో దసరా టైంలో ఓ పదిరోజుల పాటు సెలవులు వచ్చాయి. తమ వూరికి వెళ్లాలని తను ముందే నిర్ణయించుకుని ఉంది. అదే సంగతి శ్రీకాంత్‌కి చెప్పింది.

''నేను కూడా వస్తున్నా. ఎటు తిరిగీ హాస్టల్ మెస్సు కూడా ఉండదు. కలసే వెళ్దాం ఐతే'' అన్నాడు.

ఆలోచించింది. బాగానే ఉంటుంది. బెస్ట్‌ఫ్రెండ్, అదీ మేల్ ఫ్రెండ్‌తో రైలు ప్రయాణం. ఆ ఎక్స్‌పీరియన్స్ ఎలా ఉంటుందో చూడాలి.

సెలవులు రేపట్నించి అనగా ఉదయం పూట క్లాసులు అయిపోయాయి. సాయంత్రం క్లాసులు లేవని తెలిసింది. పైగా స్టూడెంట్స్ సగం మంది కూడా ఆ క్లాసులకి అటెండ్ కాలేదు.

తనతోటి స్నేహితుల్ని వదిలించుకుని క్యాంపస్‌లో శ్రీకాంత్‌కోసం కళ్లతోనే వెదుకుతోంది. వెనకనుంచి చప్పుడు చేయకుండా వచ్చి చెవిలో ''హలో'' అనడంతో దడుసుకుని ఎగిరి దూకింది పక్కకి.

పగలబడి నవ్వాడు శ్రీకాంత్. ''చ్చొ...చ్చొ...[illegible]... ఎంత భయపెట్టేవూ'' అంది గుండెల మీద చేయి వేసుకుని.

## డింపుల్ సంగతులు...

ఏమైనా విశేషాలు చెప్పండి మీ గురించి అంటే... డింపుల్ చెప్పిన విశేషాలు...


★ ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటించదల్చుకున్నాను. (ఇన్నాళ్ళకి తెలిసొచ్చింది)

★ ఇంటర్వ్యూలు ఇవ్వడం నాకస్సలు ఇష్టం వుండదు.

★ అలాగే పార్టీలన్నా, ఫొటో సెషన్స్ అన్నా నాకు చెప్పలేనంత రోత.

★ స్క్రిప్ట్ ఎంతో ఫ్రెష్‌గా వుండటం వలన 'దిల్ చాహతా హై'లో నటించడానికి ఒప్పుకున్నాను.

-రాధ



''అమ్మాయికి ప్రాణం మీద ఎంత తీపి. అయినా మీ ఆడవాళ్ళు ఇంత పిరికిగా ఉంటారేమిటి?''

''మీ ఆడవాళ్లు- అని శ్రీకాంత్ వేరుచేసి మాట్లాడ్డమా'' ఆశ్చర్యం కనబరుస్తూ అంది.

''ఓకే... ఏదో నాలిక జారింది. క్షమించండి అంజలిగారూ'' దణ్ణం పెడుతూ వినయాన్ని నటిస్తూ అనేసరికి తనకి నవ్వాగలేదు.

''హమ్మయ్యా... సరే... ఓసారి అట్లా మా రూమ్ వరకూ రావచ్చు కదా. ఇంతకాలం నుంచీ స్నేహం చేస్తున్నాం. ఒక్కసారీ నువ్వు రాలేదుగా'' అన్నాడు బతిమిలాడుతున్న ధోరణిలో.

అతని రూంకి వెళ్లడమా? ఒక మగవాడి రూమ్‌కి. అతను తనకెంత మిత్రుడైనా.. ఒకే ఊరి వాడైనా... ఎవరన్నా చూస్తే ఏమనుకుంటారు?

'ఈ అంజలి మరీ ఇట్లా తయారవుతుందేమిటి?' అనుకోరా? ఛ..ఛ..ఇదేమిటి తనూ ఓ మామూలు ఆడపిల్లలా యోచిస్తున్నదేమిటి? నెవ్వర్... పోతే ఏమవుతుంది? తన మీద తనకి నమ్మకం ఉంది. ఐనా అతడి రూమ్‌లో ఉండే మిగతా 'సైన్యం' సంగతి? అదే అడిగింది.

''మా వాళ్లు ఇంకా ఆగుతారా. సెలవుల సంగతి అనౌన్స్ చేయడంతోనే నిన్ననే ఊళ్లకి చెక్కేసారు. నేనొక్కణ్ణే రూమ్‌లో'' అన్నాడు. అప్పుడతని కళ్లలోకి తను చూసుంటే అతడి రూమ్‌కి వెళ్లేది కాదేమో.

''సరే పద'' అంది.

అతడితో పాటు హాస్టల్ వైపు నడుస్తుంటే గుండెలు ఝల్లుమంటున్న సంగతి తెలుస్తూనే ఉంది తనకి.

చాలావరకూ నిశ్శబ్దంగా ఉంది హాస్టల్. ఒకరిద్దరు తప్పించి స్టూడెంట్స్ కన్పించడం లేదు. వాళ్ళు కూడా తమ వంక చూపు విసిరి అది తమకి మామూలే అన్నంత ఫీలింగ్ చూపించి ఊరుకున్నారు.

రూం నెంబర్ 18. శ్రీకాంత్ తాళం తెరచి ''వెల్‌కమ్ అంజలీ...వెల్‌కమ్''

అంటూ సాదరతని అభినయించాడు. బాచిలర్స్ ాములు ఎట్లా ఉంటాయో
తొలిసారిగా చూసిందప్పుడే. బట్టల దగ్గర్నుంచీ ( ండర్‌వేర్లు కూడా)... షేవింగ్
కిట్‌ల దాకా ఎన్నో వస్తువులు చిందరవందరగా ప ఉన్నాయి. సబ్జెక్ట్ బుక్స్
అయితే మరీ నిర్లక్ష్యంగా. ''ఇదన్నమాట మీ చ ్రులు'' అంది వాటి వంక
చూపిస్తూ. రూమ్ పెద్దదిగా ఉంది కాబట్టి ఖాళీ ే కూడా కొంత ఉండడం
సౌకర్యమే.

శ్రీకాంత్ చిన్నగా నవ్వి ''చదవడానికా యు వర్శిటీకి వచ్చేది?'' అన్నాడు,
ఓ వైరు కుర్చీని ఆమె వైపు జరుపుతూ.

''చదవడానికి కాకపోతే మరెందుకు?'' తన ంతులో ఆశ్చర్యం.

''ఎంజాయ్ చెయ్యడానికే చాలామంది దృష్టి . నన్ను మాత్రం ఆ లిస్టులో
వెయ్యాల్సిన పనిలేదు. చదువు నా తృష్ణ.'' అన్న ఆ అతడి గొంతులో అనుమా
నించాల్సింది ఏమీ అన్పించలేదు.

మళ్లీ అతడే ''ఒన్ మినిట్'' అంటూ బాత్ ామ్‌కి వెళ్లాడు.

తను అతడి పుస్తకాల వంక చూసింది. సాహి ంలో అతడికి ఇంత ఇంటరెస్టు
ఉన్నట్లు ఇంతదాకా తనకి తెలీదు. చలం, రంగన ాకమ్మ, గోపీచంద్, కుటుంబ
రావు, సంజీవ్‌దేవ్, గురజాడ, అజంతా, వాసిరెడ్డి ీతాదేవి వంటివాళ్ల రచనలు
వున్నాయక్కడ. ఇప్పటి పాపులర్ రచయితల పు ాలేవీ లేకపోవడం గమనిం
చింది. అంతలో ఫ్రెష్ అప్ అయ్యి వచ్చేశాడు శ్రీ ాంత్.

''అది సరే... రేపు ఎట్లా వెళ్దాం'' అన్నాడు ధ్యలో.

''ట్రైన్‌లో'' అంది నవ్వుతూ.

''ఆ... అది నాకు తెలీదులే... అది కాదు అ ంజలీ... డైరెక్టుగా స్టేషన్లో కలవ
డమేనా? మధ్యలో ఎక్కడన్నా కలుసుకుని స్టేష వెళ్లడమా?''

''మధ్యలో కలుసుకోవడమా? ఆ ఛాన్సే లే ఎందుకంటే స్టేషన్‌కి నాతో
పాటు మా బాబాయి కూడా కంపల్సరీగా వస్తారు. అందుచేత మనం కలిసేది స్టేషన్లోనే. అదీ ఆయన వెళ్లిపోయిన తర్వాతనే''

''ఈ పెద్దాళ్లంతా ఇంతే. ఆడపిల్లలంటే అలుసు'' పొయెటిగ్గా అన్నాడు.

''పెద్దాళ్లే ఏమిటి? ఇంత చిన్న పిల్లగాడి నుంచీ కూడా ఆడాళ్లంటే అలుసే కదా'' అంది పెదవి విరుస్తూ.

''అబ్బా'' అన్నాడు తన వంక చూస్తూ.

''ఏమిటి?''

''ఏం లేదులే''

''ఏం లేకుండానే అబ్బా అన్నావా?'' పైగా నన్ను చూస్తూ!

''చెప్పక తప్పదా?''

''తప్పదు. చెప్పాల్సిందే''

''ఏం లేదు. నువ్వింందాక పెదవి ఒక రకంగా తిప్పావు కదా. అది బాగుంది... అందుకని''

అతడు చెప్పే విధానానికి నవ్వు వచ్చింది. ఆగలేక నవ్వింది. అతడట్లాగే చూశాడు.

ఆ కళ్లు ఏం చెబుతున్నాయి? చూసి, నవ్వు ఆపింది. ఐనా అతడి చూపులో మార్పులేదు.

''శ్రీకాంత్! ఏంటట్లా చూస్తున్నావ్?'' అంది హృదయంలో కల్లుతున్న అల జడిని అణచాలని చూస్తూ. ఆ చూపులకి అర్థం ఎక్కడో తగులుకుంటోంది.

''అంజలీ! నువ్వు... నువ్వు చాలా బావుంటావ్''

''నేనేమన్నా పదహార్లేళ్ల పిల్లననుకున్నావా- నీ పొగడ్త విని పడిపోవడానికి. నాకిప్పుడు ఇరవై రెండేళ్లు''

''ఐతే నేను అబద్ధం చెబుతున్నానని నీకు తెలిసిపోయిందన్నమాట. మొత్తా


సోరియాసిస్
వివిధ రకములు








1938 నుండి అనువంశిక ఆయుర్వేదం ద్వారా

బొల్లి

సోరియాసిస్ | బొల్లి

పొట్టు రాలే చర్మవ్యాధి

...ప్స్ సోరియాసిస్ (తలలో చుండ్రు వలె ఉండును) ఆర్థరైటిస్ సోరియాసిస్ (కీళ్ళ నొప్పులతో) ఫంగల్
...యాసిస్ (పొక్కులతో) డ్రైసోరియాసిస్ (పొడిబారినట్లు ఉండే) అనువంశిక వైద్యం ద్వారా నివారణ

గత 13 సం॥లుగా సోరియాసిస్ (పొట్టు రాలే చర్మవ్యాధి)
నివారణలో ప్రఖ్యాత వైద్యంగా పేరుగాంచిరి.

ఉబ్బసం, దద్దు ఎలర్జీ, సన్ ఎలర్జీ, కీళ్ళవాతం, సయాటికా నరముల బాధ,
తలచుండ్రు, పేను కొరుకు అనుభవ వైద్యం ద్వారా నివారణ.

డా॥ బసవయ్య ఆయుర్వేద హాస్పటల్
జగన్నాధపురం, మునసబుగారి జంక్షన్, కాకినాడ
తూ॥గో॥జిల్లా - 533 002. (0884) 372703. సెల్ : 98481 - 62013
శుక్ర, శనివారం చికిత్స కలదు. కాకినాడ (10 a.m. to 9 p.m.)

క్యాంపులు
ఆదివారం : వల్లూరి వారి వీధి, కలువపువ్వు సెంటర్ : మండపేట
సోమవారం : అక్కయ్యపాలెం, మెయిన్‌రోడ్, వొండపర్తి జంక్షన్, కనకసాయి క్లాత్ షోరూమ్ పైన:విశాఖ
బుధవారం : వేల్పూరు రోడ్, వెంకట కృష్ణా థియేటర్ : తణుకు
10 a.m. to 6 p.m

నికి నువ్వెట్లా ఉంటావో ఒప్పేసుకుంటున్నాప్పుమాట'' వచ్చే నవ్వుని బిగబట్టు కుంటూ వెంటనే అన్నాడు.

ఎంత ఉక్రోషం వచ్చేసిందో తనకి. ''యు...'' అంటూ అతడి భుజాలు పట్టుకుని నెట్టేసింది.

కుర్చీలో కూర్చున్నవాడల్లా వెనక్కి పడ్డాడు. కుర్చీ వెనక్కి జారిపోయింది. ఐతే పడేప్పుడు తనని పట్టుకోవడంతో తనూ అతడి మీద పడింది. అతడి మీద తను! తన ఒళ్ళు మొత్తంగా అతడి ఒంటి మీద ఉంది! తన ముఖం అతడి ముఖం మీద.

శ్రీకాంత్ తన కళ్ళలోకి అట్లాగే చూస్తూ రెండు చేతుల్తో తన ముఖాన్ని పట్టుకున్నాడు. అతడి ఒళ్ళు గట్టిగా తగులుతున్నా, ఆ స్పర్శ వద్దనిపించడంలేదు. అతడి ఒంట్లోంచి తన ఒంట్లోకి ఏదో జ్వరున ప్రవహించినట్లనిపించింది. అతడి శ్వాస తన చెంపల్ని కాల్చేస్తోంది. చప్పున ముద్దు పెట్టుకున్నాడు తన పెదాలమీద.

అతడి పెదాల్లోంచి తన పెదాల్లోకి విద్యుత్ ప్రవహించినట్లు.. నెత్తురు సుర సుర మండినట్లు... నరాలు గిలగిలా కొట్టుకున్నట్లు... బాధ! ఆ బాధలో ఏమాత్రం కష్టంలేదు. అది... తియ్యటి బాధ.

దేహం 'వొద్దొద్దు' అంటుంటే హృదయం 'కావాలీ కావాలీ' అంటోంది. మెత్తగా అతడి ఛాతీకి వొత్తుకుంటుంటే... తనకి ఊపిరి ఆడనట్టుగా ఉంది.

శ్రీకాంత్ చేతులు చెంపలమీంచి కిందికి జారి నడుం మీదికి, అక్కణ్ణించి పిరుదుల మీదికి దిగి... ఒత్తాయి. ఇప్పుడు తను కిందా, అతడు పైనా! మెడవంపులో ముద్దు పెట్టుకుని తలని కొంచెం కిందికి వంచి రుద్దాడు. ఫెళఫెళఫెళ... భుగభుగభుగ... ఝుణఝుణఝుణ... లావా పెల్లుబుకుతోంది. నెత్తురు సురసురా మరుగుతోంది. నరాలు గిలగిలా తన్నుకుంటున్నాయి. ఐనా ఎక్కడో...ఏ మూలో... స్త్రీత్వం నిద్రలేచి... మంట మంట... సెగసెగ... అరమోడ్పులైన కన్నుల్ని చటుక్కున విప్పింది. పొట్టమీద శ్రీకాంత్ తలని తోస్తూ ఒక్క ఉదుటున లేచింది.

''నో...నో.. శ్రీకాంత్. తప్పు తప్పు'' అంటూ చెదిరిన జుట్టుని సరిచేసుకుంటూ కుర్చీలో కూర్చుంది.

శ్రీకాంత్ కొద్దిసేపు మౌనంగా ఉండిపోయాడు.

''అంజలీ... ఫర్‌గెటిట్. బట్ రియల్లీ ఐ లవ్యూ... ఐ నీడ్ యూ'' అన్నాడు తన కళ్ళలోకి ఆరాధనగా చూస్తూ. తను అతడి కళ్ళలోకి ఎందుకనో చూడలేకపోయింది. ముఖం మరోపక్కి పెట్టుకుని ''లేదు లేదు... ఇప్పుడే ఏమిటిది. దీసీజ్ నాట్ లవ్. జస్ట్ అట్రాక్షన్. నువ్వు సాధించాల్సింది ఎంతో ఉంది. ముందు నీ లక్ష్యం సాధించు. తర్వాతే ఏదైనా'' అంది. తన గొంతులో బలహీనత తనకే తెలిసింది.

ఒకటి మాత్రం నిజం. తమ మనసులు మరింతగా దగ్గరయ్యాయి ఆ సంఘటన తర్వాత, దేహాలు సయితం దగ్గరవుతూ.. 'ఆఖర్లో' విడిపోతూ వచ్చాయి.

చదువు అవడంతో తను వచ్చేసింది ఊరికి. ఐనా శ్రీకాంత్ ఊరికి వచ్చినప్పుడల్లా తమ ఇంటికి వస్తున్నాడు- ఒక జూనియర్‌గా. అతడేవో తెలుసుకోవడానికి తన వద్దకు వస్తున్నట్టూ, వాటిని తను సాల్వ్ చేస్తున్నట్టూ బిల్డప్ తమ వాళ్ళకి. అసలు సంగతి వాళ్ళకి తెలీదు పాపం! వెళ్తూ వెళ్తూ తన దేహాన్ని హత్తుకుంటాడనీ, తన లేత పెదాల్ని అతడి బండపెదాలతో ఒత్తుతాడనీ అంతకంటే తెలీదు. అతడి ఎం.ఏ పూర్తయింది. మరికొంత కాలం గడిచింది.

తను బి.ఇడి పూర్తి చేసి తమ ఊర్లోనే మున్సిపల్ హైస్కూల్లో టీచర్‌గా చేరింది. శ్రీకాంత్ వ్యవసాయశాఖలో తెనాలిలో ఉద్యోగం సంపాదించాడు.

ఇప్పుడు తనకి ఆర్థికంగా స్వేచ్ఛ చిక్కింది. పెళ్ళి గురించి ఇంట్లో గొడవలు సాగుతున్నాయి. తనని ఆమె తమ్ముడికిచ్చి పెళ్ళి చేయాలని అమ్మ ఆలోచన. తను ఖచ్చితంగా చెప్పేసింది అతణ్ణి పెళ్ళి చేసుకోవడం తనకిష్టం లేదని.

ఈ స్థితిలో శ్రీకాంత్‌కి ఫోన్ చేసి సంగతి చెప్పింది. ''సరే ఐతే. తొందర్లోనే చేసుకుందాంలే పెళ్ళి. నేను మా అమ్మకి కూడా చెప్పి ఉంచుతాను'' అన్నాడు.

తనకి ధైర్యం వచ్చింది. ఒక ఆధారం లభించినట్టయింది.

ఇంట్లో శ్రీకాంత్ సంగతి చెప్పేసింది.

''ఇదన్నమాట అసలు సంగతి. ఆ అబ్బాయిని ఇంటికి తీసుకొచ్చినప్పుడే నాకు అనుమానమొచ్చింది. ఇట్లాంటి ముదనష్టపు పనేదో చేస్తుందని'' తిట్టిపోసింది అమ్మ. నాన్నయితే ''నా పరువు మర్యాదల సంగతి ఆలోచించావా అసలు. అదే జరిగితే నేనెట్లా మొహం పెట్టుకుని తిరిగేది'' అన్నాడు.

''చేసుకుంటే శ్రీకాంత్‌నే చేసుకుంటా. ఇందులో ఇంకో అభిప్రాయానికి తావులేదు. ఏదైనా గొడవచేస్తే మీ కూతుర్నే కాదు'' అని తను బెదిరించేసరికి బిత్తరపోయారు. ఇంక మాట్లాడలేదు.

ఆ తర్వాత శ్రీకాంత్ కోసం ఫోన్లో ప్రయత్నిస్తుంటే అతడు దొరకడంలేదు. ఎక్కడ తిరుగుతున్నాడో ఏమో.

ఉన్నట్లుండి ఇప్పుడు స్కూలుకి ఉత్తరమొచ్చింది. శ్రీకాంత్ రాసిన ఉత్తరం. ఆత్రంగా చించి చదివింది.

''డియర్ అంజలీ-

ఎట్లా చెప్పాలో నాకు తెలీడంలేదు. అమ్మకి చెప్పాను మన సంగతి. నువ్వు నా సీనియర్‌వని చెబితే వయసు అడిగింది. చెప్పాను. ''నీకంటే వయసులో పెద్దదాన్ని ఎట్లా చేసుకుంటావురా. నలుగురికీ ఈ సంగతి తెలిస్తే నిన్నెంత చులకనగా చూస్తారు. పైగా నీకది కలిసిరాదు. నేను మాత్రం దీనికి ఒప్పుకోను'' అని మొండికెత్తింది. నీకు తెలుసుగా నాన్నలేని నన్ను అమ్మ ఎట్లా పెంచి పెద్దచేసిందో. ఎంత కష్టపడి చాకిరీ చేసి నన్నింతవాణ్ణి చేసిందో. అమ్మకి నేను నచ్చచెప్పలేకపోతున్నాను. ఎంత చెప్పినా ఈ విషయంలో తను పట్టినపట్టు వదలడంలేదు. ఫోన్లో నీతో ఈ విషయం ఎట్లా చెప్పాలో తెలీక ఉత్తరం రాస్తున్నాను. నన్ను అపార్థం చేసుకోకు. నువ్వు తప్ప మరొకరు నా జీవిత భాగస్వామి కావడం నేను తట్టుకోలేను. ఏం చేయాలో తోచకుండా ఉంది- నీ శ్రీకాంత్''

ఎంత కోపం వచ్చిందో అది చదివాక. ఛ..ఛ... ఇట్లా రాశాడేమిటి? కానీ.. తనకి శ్రీకాంత్ హృదయం తెలుసు. తననెంత ప్రేమిస్తున్నాడో తెలుసు. అయినా తల్లిని ఆమాత్రం ఒప్పించలేకపోయాడా? ఉత్తరం చదివితే ఒకటి మాత్రం అర్థమయ్యింది. అతడు 'మదర్ ఫిక్సేషన్' బాపతు అని. అందులో అతడి తప్పేముంది. ఇంతదాకా తల్లే కదా అతడి సర్వస్వం. అలా ఉండడంలో తప్పు లేదు.

సరే... తనేం చెయ్యాలిప్పుడు? 'అమ్మకూచి'ని దార్లోకి తేవాలంటే అమ్మనే కదా పట్టుకోవాల్సింది. యస్. తను శ్రీకాంత్ అమ్మగారి దగ్గరికి వెళ్తుంది. తన ప్రేమ ఎంత వాస్తవమయ్యిందో చెబుతుంది. భార్యాభర్తల్లో భార్య వయసు ఎప్పుడూ తక్కువగానే ఉండాలన్నది మనువు కాలం నాటి నియమం అనీ, ఇప్పుడు దానికి కాలం చెల్లిపోయిందనీ, ఎవరు పెద్దయినా ఫర్వాలేదనీ చరిత్రలోని ఉదాహరణలు చూపిస్తుంది. అమెని ఒప్పిస్తుంది- ఇలా నిశ్చయించుకున్నాక హృదయంలోని బరువు తీరి ప్రశాంతంగా ఉన్నట్లనిపించింది అంజలికి.

☆

